

# న్యూ ఇయర్ విషెస్ పేరుతో సైబర్ నేరగాండ్ల కొత్త ప్లాన్

**నల్గొండ డిఎస్పీ కొలను శివరాంరెడ్డి**


*నల్గొండ జిల్లా బ్యూరో*

నూతన సంవత్సర శుభాకాంక్షలు పేరుతో ఉన్నదంతా దోచుకునే సైబర్ నేరగాళ్లు ప్లాన్ చేశారని నల్గొండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్గొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి కోరారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న వారి చేతికి చిక్కి ఖాతాలు కాలు చేసుకోవడమే కాదు, ఫోన్‌లో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందని ఆయన తెలిపారు. పొరపాటున లింకు క్లిక్ చేస్తే అంతే సంగతి. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపించవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకులపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్

మిగతా 2లో

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 31, డిసెంబర్ 2024 పేజీలు - 8





# ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష శక్తులని ఐక్యంగా పోరాడాలి

## సిపిఐ బహిరంగ సభలో జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

*ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో*

భారతదేశం, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు మతతత్వ ఫాసిస్టు ఆర్ - బిజెపి రాజ్ నుంచి భారతదేశాన్ని విముక్తి చేయాలని ప్రజలకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా పిలుపునిచ్చారు. ఇందుకు దేశంలోని అన్ని ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష శక్తులన్నీ ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీతో పాటు కమ్యూనిస్టు పార్టీ కూడా పోరాటం చేసిందని, అదే స్ఫూర్తితో మరోసారి బిజెపి, ఆర్ శక్తులకు వ్యతిరేకంగా లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని రాజా ఉద్ఘాటించారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పోరాటల ఖిల్లా నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగసభను నిర్వహించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ముఖ్యఅతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు హజరయ్యారు. సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి, పశ్య పద్మ, జాతీయ సమితి సభ్యులు, కె.శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాస రావు, కార్యదర్శివర్గ సభ్యులు కలవేణ శంకర్, ఎం.బాల నరసింహా, ఇ.టి.నరసింహా, వి.ఎస్.బోస్ వేదికపై ఆసీనులయ్యారు. సభలో డి.రాజా ప్రసంగిస్తూ వందేళ్ళ కింద స్థాపించబడిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన మొట్టమొదటి పార్టీ అని, వలసవాదులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేసిందని తెలిపారు. అదే వందేళ్ళ క్రితం ఏర్పాటైన ఆర్ భారత స్వాతంత్రోద్యమంలో, బ్రిటీష్, ఫ్రెంచ్, పోర్చుగీస్ వలసవాదులకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో పాల్గొనలేదని విమర్శించారు. బిజెపి గురువు ఆర్ అని,

మిగతా 2లో




# ఇండ్లస్థలాల విషయంలో వాస్తవాలు తెలియకుండా సుప్రీం కోర్టు తీర్పు

- వేతన వ్యవస్థను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వ విఫలం
- త్వరలో జర్నలిస్టులకు మెరుగైన హెల్త్ కార్డుల జారీ
- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కల్మెకోలను శ్రీనివాసరెడ్డి

*నల్గొండ జిల్లా బ్యూరో*

దేశంలో జర్నలిస్టులకు, ఐపీఎస్, ఐఏఎస్ అధికారులకు ఒకేతాటిపైకి తెచ్చి ఇండ్లస్థలాలు విషయంలో ఇచ్చిన తీర్పు చాలా నిరాశపర్చిందని, ఈ విషయంలో వాస్తవాలను గ్రహించకుండానే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కల్మెకోలను శ్రీనివాసరెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ లాంటి అధికారులతో స్వచ్ఛందంగా ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులను కలిపి తీర్పు ఇవ్వడం చాలా దురదృష్టకరమన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో జర్నలిస్టులందరికి ఒకే రకమైన వేతనాలు అంటూ ఏమి లేవని అన్నారు. దేశంలో జర్నలిస్టుల విషయంలో వేతన వ్యవస్థ చాలా దారుణంగా ఉందని పాకిస్థాన్కంటే హీనంగా ఉందని అవేదన వ్యక్తం చేశారు. దీన్ని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. జర్నలిస్టులకు

మిగతా 2లో

# ప్రభుత్వానికి వారధిగా సూర్య పత్రిక ముందుంది

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కల్మెకోలను శ్రీనివాసరెడ్డి**

**సూర్య దినపత్రిక ఉమ్మడి నల్గొండ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన చైర్మన్**




*నల్గొండ జిల్లా బ్యూరో*

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సూర్య దినపత్రిక పనిచేస్తూ ముందుకు సాగుతుందని రాష్ట్ర ప్రెస్ మీడియా చైర్మన్ కల్మే కొలను శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నల్గొండలో ఆర్అండ్‌బి అతిథి గృహంలో సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ (2025)ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సమాజంలోని లోపాలను ప్రజలకు ప్రభుత్వం చేయాల్సిన పనులను పత్రికలో వార్తలుగా రాస్తూ సూర్య దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా వారి అభివృద్ధి కోసం సూర్య పత్రిక తన వార్తల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ కృషి చేస్తుందన్నారు.

మిగతా 2లో

# ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష శక్తులని ఐక్యంగా పోరాడాలి

(మొదటిపేజీ తరువాయి)

దాని రాజకీయ విభాగమే బిజెపి అని అన్నారు. కమ్యూనిస్టు నాయకులు స్వాతంత్ర్య పూర్వమే భారతదేశ భవిష్యత్తు కోసం దేశాన్ని ముందుకు నడిపించే ఆలోచనతో రాజ్యాంగ సభ కావాలని కోరారని తెలిపారు. భారతదేశం మతపరమైన దేశం కావొద్దని, భారతదేశం లౌకిక గణ తంత్ర, ప్రజాతంత్ర దేశంగా ఫరిగడవిల్లాలని కమ్యూనిస్టులు కోరుకున్నారని, మతతత్వవాదులను, మతతత్వ సంస్థలకు చెందిన సభ్యులను సిపిఐ సభ్యునిగా చేర్చుకోవద్దని నిర్ణయించిన మొట్ట మొదటి పార్టీ సిపిఐ అని రాజా చెప్పారు. రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సైతం భారతదేశాన్ని మతతత్వ దేశంగా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని, హిందూదేశంగా మారితే భారతదేశానికి పెను విపత్తుగా పరిణమిస్తుందని హెచ్చరించారని రాజా గుర్తు చేశారు. ప్రస్తుతం రాజ్యాంగానికి, దేశానికి, ప్రజాస్వామ్యానికి బిజెపి, ఆర్ నుంచి పెనుప్రమాదం ఏర్పడిందన్నారు. వారి నుంచి దేశాన్ని పరిరక్షించడం, లౌకిక, ప్రజాస్వామ్య దేశంగా కాపాడుకోవడం పెద్ద సవాల్ మారిందన్నారు. అప్పుడు బ్రిటిష్ పోర్చుగీస్ నుంచి భారతదేశాన్ని విముక్తి చేసినట్టే, నేడు మతతత్వ, ఫాసిస్టులు, విభజన శక్తులైన బిజెపి, ఆర్ పారదోలే లక్షంగా చేసుకుని పనిచేయాల్సిన చారిత్రక కర్తవ్యం కమ్యూనిస్టులపై ఉందన్నారు.

***అంబేద్కర్ తిడితే అమిత్ దేశంలో తిరగలేడు***

కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఇలాగే తిడితే భారతదేశంలో తిరిగే పరిస్థితి ఉండబోదని, ప్రజలు తిరగబడుతారని, పోరాటం చేస్తారని రాజా హెచ్చరించారు. అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పి, తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని, ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేయక పోతే ప్రధాని మోదీ హోంశాఖ మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని రాజా డిమాండ్ చేశారు. అమిత్ హోం మంత్రిగా ఉండేందుకు ఏ మాత్రం హక్కు లేదని స్పష్టం చేశారు. విద్య, ఉపాధి కల్పన, గృహవసతి, విద్యాహక్కు, ప్రాథమిక హక్కులు ఉండాలని రాజ్యాంగం చెబుతుందని, పౌరులు గౌరవంగా ఉండాలని, రోడ్లపైన ఎవ్వరూ అడుక్కోవద్దని, తిండిలేకుండా ఉండకూడదని రాజ్యాంగంలో పొందపర్చిన విషయాన్ని రాజా వివరించారు. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం ఉండాలని రాజ్యాంగం చెబుతుందని, కానీ 75 సంవత్సరాల రాజ్యాంగ వార్షికోత్సవాలు జరుపుకుంటున్నప్పటికీ పేదలకు, సామాన్యులకు సమానత్వం, సౌభ్రాతృత్వం ఎక్కడ ఉన్నదని, ఎక్కడ న్యాయం అందుతుందని రాజా ప్రశ్నించారు. ఇప్పటికీ క్రిస్టియన్లు, ముస్లింపై దాడులు జరుగుతున్నాయని, దళితులు, ఆదివాసీలపై అత్యాచారాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. భారతదేశంలో ప్రస్తుతం దళితు, గిరిజనులు, మహిళలు, పిల్లలకు భద్రత లేదని రాజా ఆందోళన వ్యక్తం చేశారు.

***అదాని, అంబానిలను రక్షిస్తున్న మోదీ, బిజెపి***

అదాని,అంబానిలను ప్రధాని మోదీ, బిజెపి రక్షిస్తోందని రాజా విమర్శించారు. అదాని ప్రపంచ వ్యాపార వేత్తల్లోనే బిలినియర్ మారారని, ఆయనపై అమెరికా దేశంలో చార్జ్‌షీట్ దాఖలు చేసినా, ఆయనపై చర్చకు, చర్యకు మోదీ అంగీకరించడంలేదని, ఆయనను కాపాడేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. పేదలు, కార్మిక, రైతులకు మోదీ, బిజెపి ప్రభుత్వం వ్యతిరేకమని, అదాని, అంబాని లాంటి ఆశ్రిత పెట్టుబడిదారులకు వారు అనుకూలమని, అందుకే దేశంలో ఆర్థిక అసమానతలు నెలకొన్నాయని అన్నారు. దేశంలో పిల్లలు, మహిళలు రక్తహీనతతో బాదపడుతున్నట్టు సాక్షాత్తు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని రాజా అన్నారు. ప్రధాని మోదీ ఒక వైపు వికసిత్ భారత్ అని చెబుతున్నారని, మరోవైపు పెరిగిన ధరలతో ప్రజలు బాధపడుతున్నారని, వికసిత్ భారత్ ఎక్కడ ఉన్నదని రాజా కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

***ప్రతి పల్లె, పట్టణాల్లో ఎర్ర జెండా ఎగరాలె : రాజా***

భారతదేశంలో అంటరానితనానికి వ్యతిరేకంగా కుల, మత రహిత నూతన సమాజం కోసం, సోసలిస్టు భారతదేశం కోసం పోరాటం చేయాలని, అదే మన ముందు ఉన్న లక్షం అని రాజా సూచించారు. సిపిఐ శతాబ్ధి ఉత్సవవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎర్రజెండా లేని పల్లెలు, పట్టణాలు ఉండరాదని, ప్రతి గ్రామ, మున్సిపాలిటీల్లో కమ్యూనిస్టు పార్టీ బలంగా ఎదగాలని, ఆ దిశగా కమ్యూనిస్టు పార్టీ ముందుకు సాగాలని రాజా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారతదేశాన్ని బిజెపి, ఆర్ ప్రజా వ్యతిరేక విధానాల నుంచి విముక్తి కలిగించేందుకు ఎర్ర జెండా ముందుండి పోరాడాలని, సిపిఐని మరింత బలోపేతం చేయాల్సిన సమయం ఆసనన్న మైందని రాజా అన్నారు. ఎర్ర జెండా మరింత ఉన్నతంగా ఎదగాలని, పట్టణాలు, గ్రామాలకు చేరాలన్నారు. నాటి విప్లవకారుల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం మనకు గర్వకారణమన్నారు. వందేళ్ల కింద ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ నాడు భారత దేశ స్వాతంత్ర్యం, బ్రిటీష్, పోర్చుగీస్, ఫ్రెంచ్ వలసపాలకుల నుంచి ప్రజలకు విముక్తి కోసం పోరాటం చేసిందన్నారు. అలాగే తెలంగాణలో నిజాం రాచరిక, భూస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా చారిత్రక సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిందని రాజా గుర్తు చేశారు. సభకు సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం స్వాగతం పలకగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, పల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జని రత్నాకర్ మల్లేపల్లి ఆదిరెడ్డి, మాజీ ఎంఎల్ ఉజ్జని యాదగిరిరావు, సిపిఐ యాద్రాది భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కార్యదర్శులు, ప్రజా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు వేదికపై ఆశీనులయ్యారు.

# స్వర్ణ తాపడానికి విరాళాలు ఇవ్వండి

## జనవరి 1కు, ముక్కోటి ఏకాదశికి సర్వం సిద్ధం

## ఆలయ ఈవో భాస్కరరావు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆలయ ఈవో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2024 సంలో కోటి 17 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సెలవు రోజుల్లో భారీగా తరలి వస్తున్న భక్తులు. ప్రసాదా విక్రయశాలలో 120లక్షల ఆదాయం మిగిలింది. గిరి ప్రదక్షిణ మార్గంలో యదారుషి, ప్రహ్లాదుడు మండపాలు ఏర్పాట్లు చేశాం. భక్తులు సేద తీరడం కోసం జర్మనీ షెడ్లు ఏర్పాట్లు, లాక్టటేషన్ రూమ్ ఏర్పాటు, ఎస్‌విడిసి స్క్రీన్, డోనర్ సెల్, అఖండ దీపం, కొబ్బరికాయ కొట్టు స్థలం, విష్ణువు పుష్కరని భక్తులకు అందరికీ ఆలయంలో తీర్థం, శత గోపురం పట్టణ ప్రజలుకు శనివారం, మంగళవారం గర్భాలయ దర్శనం ఏర్పాట్లు. 500మంది నుంచి 1200మంది భక్తులకు అన్న ప్రసాదం పెంచాం. అసంపూర్తిగా వున్న అన్నప్రసదా భవనంను జనవరి15న అందుబాటులోకి వస్తుంది. తొమ్మిది కోట్ల రూపాయలతో రాగి కవచాలు. 21కోట్ల, 38లక్షల దానం, 10కేజీల బంగారం ఇచ్చారు.గజ స్థంభం, కళాశాల, మహా ద్వారం బంగారు తాపడం పనులు ఎవ్వరు చేశారో వారికే ఆలయగోపుర స్వర్ణ తాపడం పనులు అప్ప జెప్పాము.టెంపుల్ మొత్తం ఆన్‌లైన్‌లో తిరుమల తరహాలో విఐపి, వివిఐపిలు టికెట్ తీసుకుని వచ్చే విధంగా ఏర్పాటు. విమానం గోపురానికి జనవరి 20వరకు విరాళాలు అందజేయాలి. ఫిబ్రవరిలో మహా సంప్రోక్షణా కార్యక్రమాలు వైకుంఠ ఏకాదశి భక్తులకు స్వామివారి ఉత్తర ద్వారా దర్శనం. తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య విమాన గోపురపు స్వర్ణ తాపడపు పనులకు భక్తులు విరాళాలు ఇవ్వాలని దేవస్థానం ఈవో భాస్కర్ రావు కోరారు. సోమవారం ఆయన దేవస్థానం ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చే నెల 20 వరకు విరాళాలు ఇవ్వాలని కోరారు. స్వర్ణ తాపడం పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజుల్లుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో దివ్య విమాన గోపురం పనులు ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయని అన్నారు. అదేవిధంగా నూతన సంవత్సరం సందర్భంగా యాదగిరిగుట్ట వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాటు చేశామని తెలిపారు. లడ్డు ప్రసాదాలు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా యాదగిరిగుట్టకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా దేవస్థానం సిబ్బందిని అప్రమత్తం చేశామని తెలిపారు. తమ సిబ్బందికి ఎలాంటి సెలవులు ఇవ్వకుండా భక్తులకు సేవలు అందించేలా సిద్ధం చేశామని తెలిపారు. అదే విధంగా ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముక్కోటి ఏకాదశి నాడు వీఐపీ బ్రేక్ దర్శనాలు ఇతర ప్రత్యేక దర్శనాలు రద్దు చేస్తున్నామని తెలిపారు. భక్తులందరికీ స్వామి వారి దర్శనం లభించేలా ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు అదేవిధంగా ముక్కోటి ఏకాదశి స్వామివారి ఉత్తర ద్వార దర్శనం పనులు ప్రత్యేకంగా చేపట్టాలని భక్తులంతా తెల్లవారుజామునే స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం ద్వారా దర్శించుకునేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీంతోపాటు భక్తులు అన్నదానానికి కూడా పెద్ద ఎత్తున విరాళాలు ఇవ్వాలని కోరారు తమ పుట్టినరోజు వివాహ వార్షికోత్సవ సందర్భంగా భక్తులు అన్నదానానికి విరాళాలు ఇస్తే ఆరోజు వారి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించి వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేస్తామని తెలిపారు. అదే విధంగా యాదగిరిగుట్ట దర్శించే భక్తులకు వివిధ సందర్భాల్లో ఇలాంటి ఇబ్బందులు జరగకుండా పాత ఆచారాలను పునరుద్ధరిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహామూర్తి డీఈవో దోర్బల భాస్కర్ శర్మ, రాజన్ బాబు తదితరులు ఉన్నారు.

# న్యూ ఇయర్ విషెస్ పేరుతో సైబర్ నేరగాండ్ల కొత్త ప్లాన్

(మొదటిపేజీ తరువాయి)

చేశారంటే తిప్పలు తప్పవు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కొత్తవారు పంపే సందేశాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇప్పటికే సైబర్ కేటుగాళ్లు పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్నారు. రాబోయే రెండు మూడు రోజులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# ఇండ్లస్థలాల విషయంలో వాస్తవాలు తెలియకుండా సుప్రీం కోర్టు తీర్పు

(మొదటిపేజీ తరువాయి)

సంబందించి అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడ్రేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్యం విషయంలో ఒక స్పష్టమైన విధానాన్ని త్వరలో తీసుకరానున్నట్లు తెలిపారు. జర్నలిస్టుతోపాటు వారి కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులకు సైతం పది లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా వర్తించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలను కూడా అదుకోవడంతోపాటు కొంతమందికి పెన్షన్లు కూడా అందిస్తున్నామని చెప్పారు. చనిపోయిన తరువాత వచ్చే ఎక్స్‌గ్రేసియా కన్నా ఆసుపత్రుల్లో ఉండి ప్రాణాలతో కొట్టుమిట్లాడుతున్న జర్నలిస్టులను కూడా ఆదుకునేందుకు తెలరీగాణ ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ఇప్పటికే ఆసుపత్రుల్లో ఉంటూ చికిత్స పొందుతున్న కొంతమందికి లక్షరుపాయల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. హెల్త్ కార్డుల ద్వార వైద్యం చేసిన అసుపత్రులకు సుమారు ఏడు ఎనమిది వందల కోట్ల రుపాయలు ప్రభుత్వం బాకీ ఉన్నందున కొన్ని ఆసుపత్రులు వైద్యం అందించేందుకు ముందుకు వస్తాలేరని వారికి రేవంత్ రెడ్డి సర్కారు ఇప్పటికే రెండు మదల కోట్ల రుపాయలు చెల్లించినట్లు తెలిపారు. రోజురోజుకు మీడియాపై దాడులు పెరుగుతున్నాయంటే మనలో అనైక్యతనే అందుకు కారణమాన్నారు. మీడియా సంస్థలు తమ స్వభావాన్ని కోల్పోయి పార్టీలకు అనుసందానంగా పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. దీని వల్ల జర్నలిస్టులు తమ పాలసీని మరిచి సంస్థ పాలసీలు అంటూ అన్యాయాలను ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్నారని అన్నారు. చాలా విషయాలు సోషల్ మీడియా ద్వారనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తున్నాయన చెప్పారు. సోషల్మీడియాలో కూడా మంచి సంస్థలు ఉన్నాయని వాటికి కూడా రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ఒక పాలసీని తీసుకరానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు ఏరెడ్ల చంద్రశేఖరెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి. కోశాదికారి గుండాల యాదగిరి, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గార్లపాటి కృష్ణరెడ్డి, సలహాదారులు పుప్పాల ముట్టయ్య తదితరుల ఉన్నారు.

# ప్రభుత్వానికి వారధిగా సూర్య పత్రిక ముందుంది

(మొదటిపేజీ తరువాయి)

ఇదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ప్రజల సమస్యలను వెలికితీయడంలో ఇతర పత్రికలకు ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో ఇన్చార్జ్ దోసపాటి సత్యనారాయణ, నల్గొండ జిల్లా బ్యూరో మాదురి యాదగిరి, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, నల్గొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సూర్య పత్రిక జర్నలిస్టులు ఊర రమేష్, రాంప్రసాద్, ఫోటోగ్రాఫర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కూలీలకు భరోసా కూడా బోగసేనా

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః రైతు కూలీలకు భరోసా కింద రూ.6 వేల నగదు జమ చేస్తామని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క చెప్పిన గడువు శనివారం ముగిసిందని, ప్రభుత్వం నుండి ఎలాంటి ఉలుకుపలుకు లేకుండా పోయిందని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కూలీలకు ఆర్థిక భరోసా కింద రూ.900కోట్లు కేటాయిస్తామని డిప్యూటీ సిఎం,ఆర్థిక మంత్రి భట్టి ప్రకటించడం జరిగిందన్నారు. భట్టిమాట ఉట్టిదేనని,పొంగులేటి ప్రకటనలో పసలేదని ఆయన విమర్శించారు.గడువు ముగిసిన ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకపోవడంతో రైతు భరోసా, ,దాన్యానికి బోనస్,రైతులకు కూలీలకు భరోసా బోగసేనన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

### శ్రీ పాండురంగ స్వామి భజన మండలి స్వర్ణోత్సవాలకు

## మాజీ ఎంపీ బూర, వాసవి గ్రూప్ చైర్మన్‌లకు ఆహ్వానం





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ పాండురంగ స్వామి భజన మండలి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే జనవరి 4, 5, 6 తేదీలలో నిర్వహించనున్న భజన మండలి స్వర్ణోత్సవాలకు మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు బూర నర్సయ్య గౌడ్, హైదరాబాద్ వాసవి గ్రూప్ చైర్మన్ ఎర్రం విజయ్ కుమార్, డైరెక్టర్ ఇబ్రహీంపట్నం చంద్రశేఖర్‌లను సోమవారము కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాలు, ఆహ్వాన పత్రికలను అందజేసి కార్యక్రమాలకు హాజరు కావలసిందిగా పాండురంగ స్వామి భజన మండలి అధ్యక్షులు చక్రాల నరసింహ, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగ స్వామి, బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పోచంపల్లి పట్టణ బిజెపి అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్, భజన మండలి సభ్యులు ఎస్స్ సిద్ధేష్ తదితరులు ఉన్నారు.

### గాలి రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో

## ఘనంగా తేలుకుంట్ల చాణక్య జన్మదిన వేడుకలు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, గుర్రంపోడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల చాణక్య జన్మదిన వేడుకలను సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ గౌడ్ చాణక్యను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేలుకుంట్ల చాణక్య ఇలాంటి జన్మదిన వేడుకలు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని రియల్ ఎస్టేట్ రంగంలో ముందంజలో ఉండి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చాణక్య వెలుగొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రావుల సైదులు (ఆర్.ఎస్) గౌడ్, షేక్ సయ్యద్ మియా, జాల యాదయ్య, రావుల శ్రీనివాస్(టీ.ఎస్) గౌడ్, ఇటికాల శ్రీనివాస్, పులకరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజపేట మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మండల ప్రత్యేక అధికారి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేపట్టినట్లు దీనిలో మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ తెలిపారు. తనిఖీల్లో భాగంగా అక్కడ స్థానిక వైద్య అధికారి భరత్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి క్యాంపును పరిశీలించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ పరిశీలించి విద్యార్థుల కల్పిస్తున్న సదుపాయాలు త్రాగునీరు, భోజనం మొదలైన వాటిని తనిఖీ చేశారు. వంట సామాగ్రిని బియ్యం, పప్పు దినుసులు వివిధ ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజు తదితరులు ఉన్నారు.

## పోలిశెట్టి ఫౌండేషన్ చేయూత



భువనగిరి, మేజర్‌న్యూస్ : అర్బన్ కాలనీ ప్రతి పద్మశాలి చేనేత కార్మిక కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అక్కున చేసుకుంటామని తెలిపారు. భువనగిరి పట్టణం అర్బన్ కాలనీ 1వ వార్డ్‌కు చెందిన చేనేత కార్మికుడు రోజు మొగ్గం పని చేసి కీ"శే"బిట్ల పరందములు కస్మికగా చనిపోవడంతో వారి మృత్యు దేహానికి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మాజీ జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్ పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబం సభ్యులును,ఓద్దర్చి వారి కుమారులకు బిట్ల గణేష్ బిట్ల శ్రీనివాస్‌కు పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. భవిష్యత్ వారి కుటుంబం సభ్యులుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మరి ముఖ్యముగా చేనేత కుటుంబం సభ్యులు అన్ని విధాలుగా మా ఫౌండేషన్ సపోర్ట్ ఉంటాది అన్ని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమం వస్తుపుల శ్రీను బడుగు నర్సింహా శెట్టి శ్రీశైలం ఆంజనేయులు గోషికొండ మల్లేష్ అభినేయ రాజు పత్తి రమేష్ తదితరులు పాలొగొన్నారు.

## సంస్కృతంలో చేసిన పరిశోధనకు నాగరాజుకు డాక్టరేట్




గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రేవూరి నాగరాజు ఉస్మానియా యూనివర్సిటి నుండి సంస్కృతం విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. నాగరాజు ఉస్మానియా యూనవర్సిటీలో సంస్కృతంలో చేసిన పరిశోధనకు గాను ప్రొఫెసర్ ముక్తావాణి మార్గదర్శకత్వంలో సోమవారం డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈయన 2009 నుండి ఓయూలో విద్యను అభ్యసిస్తూ, విద్యార్థి సమస్యలపై పోరాటం చేశారు.తెలంగాణ ఉద్యమంలో విద్యార్థిగా కీలకపాత్ర పోషించారు. నాగరాజు డాక్టరేట్ పట్టా పొందడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## ట్రిబుల్ ఆర్ నార్త్ సైడ్ టెండర్ల పైన భూ నిర్వాసితుల నిరసన



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నార్త్ సైడు టెండర్ల ప్రక్రియ పైన ఇచ్చిన ప్రకటన ఆశాస్త్రీయమని, 94% భూ సేకరణ అయిపోయిందని రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చెప్పి టెండర్ ప్రక్రియను కొనసాగించాలని చేస్తున్న ప్రచారము బూటకమని, భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఒక్క రైతు కూడా అంగీకార పత్రం ఇవ్వకుండానే 94% ఎట్లా అయిపోయింది అని వాపోయారు. యాదాద్రి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ అధికారులు పోలీసుల అండతో 94% భూ సేకరణ అయిందని చెబుతూనే రైతులను భయభ్రాంతులకు గురి చేస్తూ, త్రీజీ నోటీసులు ఇస్తూ ఇంకా భూ సేకరణ ఎందుకు చేస్తున్నారు ? ఇదేమైనా మీరు చెబుతున్న ప్రజా పాలన లేక రాచరిక పాలన ? ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు రైతుల అంగీకారం లేకుండా అశాస్త్రీయంగా ఇట్లనే ముందుకు తీసుకెళ్తే భూ నిర్వాసితులు తిరగబడతారని, చావడానికి అయిన సిద్ధమే, భూములు ఇవ్వమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే సోమవారం భూనిర్వాసితులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసి ఈ టెండర్ ప్రక్రియ అశాస్త్రీయమని, భూములు ఇవ్వడానికి ఏ ఒక్క రైతు కూడా సిద్ధంగా లేదని, భూ సేకరణకు ఏ ఒక్క రైతు కూడా అంగీకారం తెలుపలేదని కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ పైన కమిషన్ వేసి నిజ నిజాలని తేల్చాలని కోరారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రేపు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ కలిసి టెండర్ ప్రక్రియపైన జరుగుతున్న అశాస్త్రీయతను తెలియజేయడానికి హైదరాబాద్‌కి పెద్ద ఎత్తున భూనిర్వాసితులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, దబ్బేటి రాములు గౌడ్, మరుపాక లింగం గౌడ్, సందగళ్ళ మల్లేష్ గౌడ్, జాల వెంకటేష్ యాదవ్, జాల శ్రీశైలం యాదవ్, నరసింహ యాదవ్, జంగయ్య యాదవ్, అంజయ్య, బొమ్మిరెడ్డి ఉపేందర్ రెడ్డి, ఏసిరెడ్డి దామోదర్ రెడ్డి, పంకర్ల యాదయ్య యాదవ్, వల్లూరి భోగయ్య, గజ్వేల్ భువనగిరి భూ నిర్వాసితులు జోసెఫ్, శ్రీనివాస్, కనకరాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉద్యమాల పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ

దామరచర్ల,మేజర్‌న్యూస్ః విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అని సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని బత్తులపాలెం ఆదర్శ పాఠశాల నందు ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు సైదానాయక్ ఎస్ఎఫ్ఐ జెండాను ఎగురవేసి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970 డిశంబర్ 30 న కే రళ రాష్ట్రంలోని త్రివేండ్రం ప్రాంతంలో అధ్యయనం పోరాటం అనే నినాదంతో స్వాతంత్ర్యం,ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందని, అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయి అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి, విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహ, నాగరాజు,అజయ్, జగన్,రవీందర్,విష్ణు, వాసు, చరణ్, రాజేష్, అంజలి, లల్లి,కావేరి,చందన,విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య



## నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలి

### సిఐ డి.శ్రీనివాస్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి సర్కిల్ పరిధిలోని తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ మండలాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలి అని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాస్ తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలి, పోలీసు వారి సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ప్రజలకు సూచించినట్లు తెలిపినారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా టపాసులు, డీజే లు నిషేధం. వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి.న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నబర్స్ లు ఇవ్వవద్దు.అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి అని కోరారు.



**గుర్రంపోడ్ :** గుర్రంపోడు మండలంలోని ప్రజలు, యువకులు ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు తెలిపారు. మండలంలోని ప్రజలు, యువకులు డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డిసెంబర్ 31 అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఏ ఒక్కరూ రోడ్లపై సంచరించరాదని అలా సంచరించి ఇతరులకు ఇబ్బంది కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ మధు తెలిపారు. గుర్రంపోడు మండలంలోని ప్రజలు ఎవరికీ అవాంతరం కలిగించకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలియజేశారు.



**గుండాల :** ప్రజలు పోలీసు నిబంధనలను పాటించాలి పాత సంవత్సరం పోయి కొత్త సంవత్సరం వచ్చే సందర్భంగా జరిగే కార్యక్రమాలలో యువకులు ప్రజలు తాగి రోడ్లమీదకి వచ్చినట్లయితే పోలీస్ పరమైన చర్యలు తప్పవని గుండాల ఎస్ఐ డి.సైదులు అన్నారు. డిసెంబర్ 31 నైట్ తాగి యువకులు ప్రజలు రోడ్డుమీదికి వచ్చినట్లయితే పోలీస్ శాఖ వారు చర్యలు తప్పవని పోలీసు నిబంధనల ప్రకారం అన్ని గ్రామాల్లో గట్టి బందో బస్సు ఏర్పాటు చేస్తున్నామని ఎవరైనా హద్దు మేరితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు తల్లిదండ్రులు పిల్లలకు బైకులు ఇచ్చినట్లయితే తల్లి తండ్రుల మీద కూడా కేసు నమోదు చేస్తామని జిల్లా పోలీసు అధికారి ఆదేశాల మేరకు గుండాల మండలంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ప్రతి గ్రామంలో కూడా పోలీసు వాహనాలతో మొబైల్ పెట్రోలింగ్ నిర్వహించి ఆయా గ్రామాల సేవలందిస్తామని అన్నారు. ప్రజలు సహకరించి మా సేవలు వినియోగించుకోవాలని అన్నారు.




**కనగల్ :** మండల ప్రజలు నూతన సంవత్సరవ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుకోవాలని ఎస్ఐ విష్ణు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31న రాత్రి 10గంటల నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించి పట్టుబడిన వారిపై కేసుతో పాటు బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. పోలీసుల సలహాలు సూచనలు పాటిస్తు, ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు.గంజాయి,డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాలను సేవించే వారిపై ఎప్పటికి కప్పుడు డ్రగ్స్ టెస్టు కిట్ల ద్వార తనిఖీలు నిర్వహించడం జరుగుందన్నారు.మఫ్టీ టీం,స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో అక్రమ సిట్టింగులు, ఆరుభయట మద్యం సేవించే వారిపై చర్యలు తప్పవన్నారు.మహిళలను, చిన్నారులను మద్యం తాగి మద్యం తాగి వేదింపులకు గురి చేస్తే వారి షీటీం బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంటాయన్నారు. డీజే,సౌండ్ సిస్టంను,బాణసంచాలు కాల్చడం చేస్తే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. మండల వ్యాప్తంగా సీసీ కెమరాల ద్వార ఎప్పటికప్పుడు రికార్డులు చేస్తామన్నారు. పిల్లల తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపి జాగ్రతగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలన్నారు.



**చివ్వెంల :** నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలి, పోలీసు వారి సూచనలు పాటించాలని చివ్వెంల ఎస్సై వి.మహేశ్వర్ ప్రజలకు సూచించారు. సోమవారం స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ముఖ్యంగా పటిష్టమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయన్నారు. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న వేదిరె బ్రదర్స్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి సంకు నర్సమ్మ మరణించారు.విషయం తెలుసుకున్న కొంపెల్లి గ్రామానికి చెందిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మెగారెడ్డి మరియు ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి లు ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు. తన తల్లి పూలమ్మ స్ఫూర్తితో ఆపదలో ఉన్న ఉన్నవారికి అండగా ఉండాలని మానవత్వంతో తమ వంతుగా రూ.10,000/- రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జాల వెంకన్న, బోయపర్తి లింగయ్య, బాజ మనోజ్, సంకు యాదగిరి, సంకు శంకర్, హరి, సంకు లింగయ్య, సంకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సురక్ష హెల్త్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఫుల్ బాడీ స్కానింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. బయోటెక్నాలజీ మరియు సీడం హెల్త్ అనలైజర్ మిషన్ ద్వారా బాడీ హెల్త్ స్కానింగ్ చేయడం మరియు స్కానింగ్ ద్వారా బి.పి, షుగర్, థైరాయిడ్, గ్యాస్ ట్రబుల్, హార్ట్, లివర్, పాంక్రియాశిస్, కిడ్నీ, జీర్ణాశయము, మోకాళ్ళ అరుగుదల, పిక్కలు పట్టడం, అరికాలు తిమ్మిర్లు, అధిక బరువు, విటమిన్ల లోపం మరియు సోరియాసిస్ ఉన్నవారికి ఈ క్యాంపు నందు తగిన సలహాలు సూచనలు తీసుకోవాలని క్యాంపుకు సంబంధించిన సిబ్బంది సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు సిబ్బంది గార్లపాటి భూపాల్ రెడ్డి, సబ్బు రామిరెడ్డి, గోపిరెడ్డి, నవిలే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో సంఘ పరిధిలోని గ్రామాల రైతులకు పాడి గేదెల కొరకు ఎనిమిది మందికి 25 లక్షల 25వేల రూపాయల రుణాలు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. వ్యవసాయ రుణాలతో పాటు పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు తమ సంఘం నుండి అతి తక్కువ వడ్డీకే రైతులకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రెండు ఎకరాల పొలం ఉన్న రైతులకు నాటు కోళ్ల పెంపకం, గొర్రెలు కొనుగోలు చేసేందుకు 50 శాతం సబ్సిడీపై రుణాలు మంజూరు చేస్తున్నామని,రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు గుండపునేని ప్రభాకర్ రావు, శెట్టి శ్రీనివాసరావు, వట్టే సీతారామయ్య గోబ్రా సీఈఓ మంద వెంకటేశ్వర్లు రైతులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

### పాలడుగు నాగార్జున

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపిఎం నల్గొండ మండలం కమిటీ సమావేశం దొండ కృష్ణారెడ్డి అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం 6 గ్యారంటీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలము చెందుతుందని అన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు చేయని పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. కనీసం రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూలే పరిస్థితి ఉందని అన్నారెడ్డి గూడెం అప్పాజీపేటలో వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలైనా ప్రతి మహిళకి 2500 రూపాయలు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తిచేసి నల్గొండ మండలంలో పిల్ల కాలువల ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించాలని డిమాండ్ చేశారు. చందనపల్లి గ్రామానికి దగ్గరలా ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్ యార్డ్ను వెంటనే తొలగించాలని కోరారు. ఎన్నికలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు తొలగిస్తామని వాగ్దానం చేశారని, కానీ నేటికీ అమలుకు నోచుకోవడం లేదని తెలియజేశారు. దీనివలన రామారం చందనపల్లి పానగల్లు సూరారం రామారం గ్రామాల ప్రజలు అనారోగ్యాలకు గురైన పరిస్థితి ఉందన్నారు. కుక్కలు, దోమలతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. మండలంలో లింకు రోడ్లను పూర్తి చేయాలని కోరారు. మండలానికి ప్రత్యేక తఃశిల్దర్ కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ సిపిఎం మండల కార్యదర్శి నలుపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు దొండ కృష్ణారెడ్డి, కొండ వెంకన్న, పోలే సత్యనారాయణ, నాలుపరాజు సైదులు, బొల్లు రవీందరు, ఉప్పుల గొపాలు, గోలి నర్సింహా, మానుపాటి ఎల్లయ్య, ఏపూరి జానయ్య, కొత్త అంజయ్య, కండే యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తుల అరెస్ట్

## నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పెద్దవూర ఎస్ఐ, పోలీసులు



హాలియా, మేజర్‌న్యూస్ : నందికొండ మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్ కాలనీలో హత్యాయత్నానికి పాల్పడి ఆంధ్ర వైపు పారిపోతున్న ఐదుగురు వ్యక్తులను నందికొండ సిఐ బీసన్న, ఎస్ఐ సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం సాగర్ పోలీసులు అరెస్టు చేశారు. నందికొండ సీఐ బీసన్న తెలిపిన సమాచారం ప్రకారం వివరాల్లోకి వెళితే పెద్దవూర మండలం నాయనవానికుంట గ్రామానికి చెందిన మేకల పవన్(24) ఈ నెల 23న చింతలపాలెం గ్రామానికి చెందిన తమ బంధువుల తగువను తీర్చే విషయంలో మధ్యవర్తిగా హాలియా వెళ్ళగా అదే పంచాయతీకి మధ్య వర్తులుగా మాట్లాడడానికి అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మేకల సతీష్ అతని స్నేహితులు, రామకృష్ణ మోతమారి కోటేష్, కనకరాజు బ్రహ్మయ్య, దుగ్యాల మహేందర్ వచ్చారు. పంచాయతీ విషయంలో మేకల పవన్, మేకల సతీష్ ల మధ్య చిన్న తగువు జరగగా ఆ తగువను మనసులో పెట్టుకున్న సతీష్, అతని స్నేహితులు కలిసి పవన్ పై ప్రతీకారం తీర్చుకోవాలని పథకం ప్రకారం అదే రోజు సాయంత్రం కారులో కర్రలు, బీరు సీసాలతో ముసలమ్మ చెట్టు గ్రామం వద్దకు వచ్చి పవన్‌కు ఫోన్ చేసి రెచ్చగొట్టే విధంగా మాట్లాడి తను వచ్చే విధంగా చేసుకున్నారు. ముందస్తు పథకం ప్రకారం వారు తెచ్చుకున్న కర్రలతో పవన్ పై విచక్షణా రహితంగా దాడికి పాల్పడటంతో పవన్ తలకు, రెండు చేతులు కాళ్ల పై తీవ్ర గాయాల పాలై రక్తస్రావం జరుగుతుండగా చుట్టుపక్కల వారు వారించే ప్రయత్నం చేస్తుండగా, సమాచారం అందుకున్న పెద్దవూర పోలీసులు అక్కడకు చేరుకోవడంతో పోలీసులను చూసి వారు పరారయ్యారు. పవన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సమయంలో ఈనెల 29న నిందితులు ఆంధ్ర వైపు పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా సమ్మక్క సారక్క వద్ద పోలీసులకు పట్టుబడగా వారి నుండి కారు, ఒక మొబైల్ ఫోన్, హత్యాయత్నానికి వాడిన కర్రలను సీజ్ చేయడం జరిగిందని సిఐ బీసన్న తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన అన్నారు.

# కోదాడ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

## చైర్మన్‌గా ఏపూరి తిరుపమ్మ, వైస్ చైర్మన్‌గా ఎస్.కె.బషీర్



చైర్మన్
ఏపూరి తిరుపతమ్మ సుధీర్



వైస్ చైర్మన్
ఎస్.కె.బషీర్

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించింది. పాలకవర్గం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఇటీవల ప్రభుత్వానికి పంపించడంతో మార్కెటింగ్ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు పాలకవర్గాన్ని నియమిస్తూ సోమవారం జీవో జారీ చేశారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా నడిగూడెం మండలానికి చెందిన ఏపూరి తిరపమ్మ సుధీర్, వైస్ చైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోదాడ పట్టణానికి చెందిన షేక్ బషీర్, డైరెక్టర్లుగా చింతకుంట్ల సూర్యం, కాసర్ల కోటయ్య, తమ్మనబోయిన వీరబాబు, కునుగుంట్ల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ మని, రేపాని శ్రీను, మల్లు వెంకట్ రెడ్డి, బానోత్ అమర్ సింగ్, దొంగల నాగవేణు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, పోతుగంటి అభిరామ్, కంపెల్లి నర్సిరెడ్డి, అనంతగిరి పిఎసిఎస్ చైర్మన్, కోదాడ మున్సిపల్ చైర్మన్, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి, వ్యవసాయ శాఖ ఏడీలు డైరెక్టర్లుగా నియమితులయ్యారు. ఈ పాలకవర్గం రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతుంది.

# చదువు మన తలరాతను మారుస్తుంది

## జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు దారోజు భాగ్యరాజు

## 15వేల రూపాయల మెటీరియల్ పంపిణీ




చివ్వెంల, మేజర్‌న్యూస్ : చదువు మన తలరాతను మారుస్తుందని జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు దారోజు భాగ్యరాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో ఆయన తండ్రి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దారోజ్ జానకిరాములు జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 15వేల రూపాయల విలువ గల నోట్‌బుక్స్, పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దారోజు భాగ్యరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. మన గ్రామంలో ప్రతి ఒక్క విద్యార్థి పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులై గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని భారత దేశ అభివృద్ధి విద్యుతోనే సాధ్యమనవుతుందన్నారు. కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని సూచిస్తూ 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మొలుగూరు సునీత, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ శ్రీనివాస్, కౌన్సిలర్ షఫీఉల్లా, నిమ్మల వెంకన్న, మాజీ సర్పంచ్ వీరయ్య, మాజీ ఎంపిటిసి సాగర్, మాజీ వార్డుమెంబర్ రామల్లు, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీలను వెంటనే పరిశీలించాలి

## కలెక్టర్ హనుమంతు రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు రావు వివిధ శాఖల సంబంధిత అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 57 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 35, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 5, మున్సిపాలిటీ 4, సంక్షేమ శాఖ 3, జిల్లా పంచాయితీ శాఖ 3, హౌసింగ్ 2, ల్యాండ్ సర్వే 2, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ, పోలీస్, విద్య శాఖకు ఒక్కొకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగి రెడ్డి, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనల తో పాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్ర నామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామ లింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30లకు అర్చన రాత్రి 8.15 నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదు పరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 22,75,735. శ్రీ స్వామి వారి దివ్య విమాన గొపురమునకు బంగారు తాపడం నిమిత్తము బి.రాఘవ చార్య లక్ష్మీదేవి దంప తులు, కొడుమగుళ్ళ దామోదర్ ఆచార్య రూ:/-2,54,348 డీడీలను ఈవో భాస్కర్ రావుకి అందజేసినారు.

# మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



అధ్యక్షునిగా కొప్పు రామకృష్ణగౌడ్



వుట్కూరి భార్గవ్ సైదులు

నేరేడుచర్ల, మేజర్ న్యూస్ : మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని గౌరవ సలహాదారులు, సీనియర్ జర్నలిస్టులు సుంకరి క్రాంతికుమార్, కొప్పు సోమేశ్వర్ సమక్షంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ అధ్యక్షునిగా కొప్పు రామకృష్ణ ( సూర్యదినపత్రిక), ప్రధాన కార్యదర్శి వుట్కూరి భార్గవ్‌సైదులు( పృథ్వీ దినపత్రిక), ఉపాధ్యక్షులుగా ఇంజమూరి రాజేష్ ( తెలంగాణం), సంకబుడ్డి సురే ష్ ( ప్రజా సంగ్రామం), సహాయ కార్యదర్శులుగా మిడిసిన మెట్ల సతీష్ (తీన్మార్), కూరపాటి శ్రీనివాస్( సూర్యదిశ),కోశాధికారిగా కంభం సీతారామరెడ్డి( మెట్రో న్యూస్) ఎన్నికయ్యారు. సమావేశంలో వివిధ దినపత్రికల విలేకరులు జానకి రాములు, సైదులు,శ్రీనివాస్, పుల్లారావు, విజయ్‌కుమార్, లూకాస్, చంద్రశేఖర్, పాల్గొన్నారు. మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో నేడు ధనుర్మాసంలో 15వ రోజును పురస్కరించుకొని లోక కళ్యాణం కోసం, సకల ప్రాణజనులందరూ సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలని, ఎటువంటి రోగ బాధలు ఉండకుండా ఉండటం కోసం మహా ధన్వంతరి యాగాన్ని అర్చక స్వాములు నిర్వహించారు. ఈ ధన్వంతరి యాగంలో విశేషంగా భక్తులందరూ పాల్గొని శ్రీ స్వామివారి తీర్ధ ప్రసాదాన్ని స్వీకరించారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శ్రీ గోదాదేవి అమ్మవారికి పసుపు, సుగంధ ద్రవ్యాలతో పంచ కలశ పంచామృతాభిషేక సేవను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అర్చక స్వాములు మేళతాళ మృదంగ ధ్వనుల మధ్య శ్రీ గోదాదేవి అమ్మవారికి సారె సమర్పించడం జరిగింది. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# బహిరంగ ప్రదేశంలో మద్యం త్రాగితే కఠిన చర్యలు తప్పవు...



## ప్రశాంత వాతావరణంలో కొత్త సంవత్సరం వేడుకలు చేసుకోవాలి..

## మద్యం మత్తులో వాహనాలు నడిపితే జైలుకే

## ఎస్సై గోపికృష్ణ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పెన్‌పహాడ్ ఎస్సై గోపికృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతూ సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, కొత్త సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. రోడ్లపై మద్యం సేవిస్తే మందుబాబులపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. బహిరంగ ప్రదేశంలో మద్యపానం సేవించడంపై, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై చట్టప్రకారం వ్యవహరిస్తామన్నారు. గ్రామశివారులు, నిర్మానుష్య ప్రాంతాలు, ఆట స్థలాలు, పాఠశాలల ప్రాంగణాలు, చెరువు కట్టలు, మూసి నది లాంటి ప్రాంతాల్లో సిబ్బంది ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు. అనుమానితులను విధిగా తనిఖీ చేస్తున్నామని, ఆరుబయట మద్యం తాగేవారి సమాచారం పోలీసు వారికి తెలిజేయాలన్నారు. మద్యం ప్రియులు ఆరుబయట మద్యం త్రాగడం మానుకోవాలని ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి కావున మద్యం తాగి వాహనాలు నడపవద్దని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు.

# చెడు రసయనాల పరిశ్రమలను పల్లెల్లో పెట్టొద్దు

## - బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

## - వ్యవసాయ భూముల్లో విషం వెదజల్లే కంపెనీలు పెడితే సహించం

## - కోళ్ల పరిశ్రమల ద్వార ప్రజల జీవనం అస్తవ్యస్తం



మునుగోడు, మేజర్‌న్యూస్ : చెడు రసయనాల పరిశ్రమలను పల్లెల్లో పెట్టొద్దని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పరిశ్రమ యజమానులను హెచ్చరించారు. సోమవారం మండలంలోని కోతులారం గ్రామంలో గ్రామ నివాసాల పక్కనే ఏర్పాటు చేయదలిచిన కోళ్ల పరిశ్రమ పై గ్రామ ప్రత్యేక అధికారి విజయ బాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కోళ్ల పరిశ్రమ అనుమతులపై గ్రామ ప్రజల అభిప్రాయలను సేకరించారు. గ్రామ ప్రజలు చేడు వాసనలు వెదజల్లే కోళ్ల పరిశ్రమ ఏర్పాటు చేయవద్దని, కొద్ది మంది వ్యాపారులు స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడొద్దని గ్రామ ప్రజలు ముక్త కంఠంతో వ్యతిరేకించారు. పచ్చని పల్లెలలపై చేడు కాలుష్యం వెదజల్లే ప్రైవేట్ పార్మా కంపెనీలు, కోళ్ల పరిశ్రమలు రొండు పంటలు పండే వ్యవసాయం భూములలో అక్రమంగా వ్యాపార దృక్పథం తో గ్రామీణ ప్రాంతాల జీవితాలతో చెలగాట మాడుతున్నారని అన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వ అధికారులు వ్యహరించాలని, ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. కోతులరం లోనే కాదు మునుగోడు నియోజకవర్గంలో ఎక్కడ విషాన్ని వెదజల్లే పార్మ కంపెనీలూ కానీ, కోళ్ల పరిశ్రమలు పెట్టిన తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని పేదల ప్రాణాలతో చెలగాటమాడే ప్రైవేట్ వ్యాపారుల అగాడాలను సహించబోమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా విష రసాయనాలు వెదజల్లే పరిశ్రములకు అనుమతులు ఇవ్వొద్దని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వట్టికోటి శేఖర్, గ్రామ కార్యదర్శి బాబు, మాజీ సర్పంచ్‌లు జాజుల పారిజాత సత్యనారాయణ, జక్కలి లోకేష్, జాజుల వెంకటేష్, పందుల అంజయ్య, వట్టికోటి వెంకటేష్, గురిజా నర్సింహ గౌడ్, జాల బచ్చి ప్రసాద్ యాదవ్, కందుల ప్రభాకర్, పందుల నరసింహ, కందుల రాజు, జాజుల రామకాంత్, ఏపూరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కె.జి.బీ.వి.లో డిపుటేషన్స్ రద్దు చేయాలి

## జిల్లా యూ.టి.యఫ్ కార్యదర్శి వెంకటేష్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గత 21 రోజుల నుంచి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు అనగా కేజీబీవీ, యుఆర్ఎస్, సి ఆర్ పిలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం పిలిచి ప్రభుత్వం చర్చలకు పిలిచి ఉపాధ్యాయ సంఘాలతో కో ఆర్డినేషన్ మీటింగ్ సమావేశం నిర్వహించి వాళ్ళు ఒప్పించి సమ్మె విరమింప చేయకుండా ఏకపక్ష నిర్ణయాలతో జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇవ్వడం సరైనది కాదని టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. వెంటనే ఈ డిప్యూటేషన్ లను ఉపసంహరించుకొని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను పిలిచి వారి సమస్య పరిష్కారం చేసి సజావుగా యుఆర్ఎస్, కేజీబీవీ విద్యాసంస్థలను సిబ్బందిని పని చేయించాలని కోరుతున్నాము. ఈ విధంగా డిప్యూటేషన్ లు ఇవ్వడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల మధ్య ఒక అగాధం సృష్టించి ప్రభుత్వం పబ్బం గడుపుకోవాలని చూస్తుంది. ఇది సరైనది కాదు. ఈ డిమాండ్లు ఇప్పటికిప్పుడే వచ్చినవి కావు సుప్రీంకోర్టు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం, తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు హోదాలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకే సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరుతున్నారు. 15 రోజుల ముందే నోటీస్ ఇచ్చిన ప్రభుత్వం మొక్కుబడి చర్చలు జరపడం వల్ల ఈ పరిస్థితి దాపురించింది. కాబట్టి ఈ అనివార్య పరిస్థితిని నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నల్గొండ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.

# మదర్ ముస్లిం పెద్దలతో దళిత నాయకులు సమావేశం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మదర్ స దారుల్ ఉల్లం నల్గొండ లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల జమియతు ఉల్లా ఉల్లమ జనరల్ సెక్రెటరీ కాలిక్ అహ్మద్ సాబీర్ నల్గొండ జిల్లా ప్రముఖ దళిత ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు అనంతరం ఆయన మాట్లాడుతూ మన భారతదేశంలో దళితులు మైనార్టీల మీద జరుగుతున్న దాడులను అరికట్టాలి భారత రాజ్యాంగాన్ని దళిత మైనార్టీలు బహుజన వర్గాలు ఏకం కావాలని హక్కులు కాపాడుకోవాలని తెలియజేశారు భవిష్యత్ కార్చరణ తేదీ త్వరలో ప్రకటిస్తామని తెలిపారు కార్యక్రమం అనంతరం మత పెద్ద మూలాన ఎస్సాను ఉద్దీన్ గారిని శాలువాతో సత్కరించడం జరిగింది మాదిగ యూత్ జెఏసి నాయకులు పెరిక కరణ్ జయరాజ్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాధికార లక్ష్యంగా పోరాటం చేయాలని తెలియజేస్తూ పార్లమెంట్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు చాలా బాధాకరమని ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మూలాన ముక్తి సిద్ధికి మౌలానా అక్బర్ ఖాన్ ఫరూఖాన్ సంఘ కమిటీ సభ్యులు సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న కో కన్వీనర్ కలకుంట్ల వినోద్ చారి ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి స్టేట్ మెంబర్ సందీప్ పవర్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కందుల మోహన్ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మారపాక నరేందర్ బొజ్జ నరసింహ వీరస్వామి, సింగం శ్రీకాంత్ మేడిపల్లి శీను ప్రవీణ్ శ్రీకాంత్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత వార్షికోత్సవ మహాసభకు తరలి వెళ్ళిన నాయకులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన సిపిఐ శత వార్షికోత్సవ మహాసభకు మండల కేంద్రం నుండి సిపిఐ మండల పార్టీ కార్యదర్శి కోట్ల ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు సోమవారం భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు యానాల వెంకటరెడ్డి, మద్దెల రామ్మూర్తి, లింగయ్య, రవి, వెంకన్న, సైదులు, మల్లయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

***భువనగిరి :*** పేద ప్రజల, కార్మికుల పక్షాన నిరంతరం పోరాడే ఏకైక పార్టీ భారత



కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్ తెలిపారు. సోమవారం సిపిఐ శతజయంతి (100 సంవత్సరాల) ఉత్సవాల్లో భాగంగా నల్గొండలోని నాగార్జున కాలేజీ గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగ సభకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం నుండి ఏఐటీయూసీ కార్మికులు బస్సు, టాటా ఏసీ, బొలెరో మాక్స్ వాహనాలో వందలాదిగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ 26 డిసెంబర్ 1925న ఆవిర్భవించిన సిపిఐ నాటి నుండి నేటికీ పేద ప్రజల కోసం పోరాడుతుందని, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి సాధించిన ఘనత సిపిఐ పార్టీకి ఉందని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి లక్షల ఎకరాలు పేద ప్రజలకు పంచిన ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుందని ఆయన తెలిపారు. పోరాటాల పురటి గడ్డ నల్గొండలో జరుగుతున్న బహిరంగ భారీ బహిరంగ సభకు భువనగిరి నుంచి వందలాదిగా ఏఐటీయూసీ కార్మికులు తరలి వెళ్లారని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు గౌరవంతుల శ్రీనివాస్, వల్దస్ నరసింహ, స్వామి, బాగాల వసంత, ముంతాజ్ బేగం, రాజమణి, బుచ్చమ్మ, డానియేల్, జగన్, కృష్ణ, స్వామి, గణేష్, సంధ్య, కరుణాకర్, శాంతమ్మ, నిర్మల, లలిత, జయమ్మ, బాలమణి, నర్సింహా, మల్లేష్, రాజు, సత్యనారాయణ, పాండు, సత్తయ్య, తదితరులు ఉన్నారు.

***హుజూర్‌నగర్ రూరల్ :*** నల్లగొండలో జరిగే సిపిఐ బహిరంగ సభకు పట్టణంలోని




జంగిడిబజార్‌కు చెందిన సిపిఐ, జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నాయకులు సోమవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ, ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ భూమి, భుక్తి,విముక్తి కోసం పోరాడిన పార్టీ సిపిఐ అని,అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ,ఆకలి,పేదరికం,శ్రమదోపిడి ఎక్కడ ఉంటే అక్కడ కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని వారన్నారు. కమ్యూనిజం అజేయమన్నారు. బహిరంగసభకు తరలివెళ్లిన వారిలో పశ్య పిచ్చమ్మ, సుందరి పద్మ, దేవరం రవీందర్‌రెడ్డి, కొట్టు మోహన్‌రావు, సిగినం పుల్లమ్మ, సోమగాని లక్ష్మమ్మ, వడ్లానపు వెంకన్న, కూరాకుల వెంకన్న, కొట్టు కృష్ణ, బొమ్మనబోయిన వీరయ్య ఉన్నారు.

# కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

-ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్

30హెచ్ఎన్ ఆర్ 4 మాట్లాడుతున్న నాగన్నగౌడ్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: ఇటుక బట్టీలలో చేసే కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ ఇటుక బట్టీల యజమానులను కోరారు. సోమవారం పట్టణంలోని చింతలమిల్లులో ఇటుకబట్టీల యజమానులు, కార్మికుల సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల యొక్క త్రైవార్షిక అగ్రిమెంట్ గురించి నాగన్నగౌడ్ ఇటుకబట్టి యజమానులతో చర్చలు జరిపారు. కార్మికుల త్రైవార్షిక అగ్రిమెంట్‌పై ఇటుకబట్టి యజమానులు సానుకూలంగా స్పందించడంతో కొంత మేరకు చర్చలు సఫలమయ్యాయి. అనంతరం కార్మికులచేత సమాన పనికి సమాన వేతనం,8 గంటల పనివిధానం అమలు చేయాలనే అంశాలపై ప్లకార్డులు ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమంలో ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి చింతకాయల రాము, సలిగింటి జానయ్య,కందుల వెంకన్న,పాలకూరి లాలు, తాతారావు, మంగా,నాగమణి పాల్గొన్నారు.

# జ్ఞానసరస్వతీ దేవాలయంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో అభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల జ్ఞాన సరస్వతీ దేవాలయంలో సోమవారం మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారికి అభిషేక పూజలను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించడం జరిగింది. అమ్మవారి మూలవరులకు పంచామృతాలతో,పంచసూక్తాలతో పూజలు నిర్వహించారు. శ్రీసూక్తం పారాయణం చేసి,లక్ష్మీగణపతి హోమాన్ని నిర్వహించారు. వేద పండితులు చరణ్‌శర్మ,విశ్వనాథ శర్మ వేదపఠనాన్ని శ్రావ్యంగా గానం చేశారు. తిరుప్పావై పాశురాలను మహిళలు వీనులవిందుగా చదివారు. తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు సారథ్యంలో శ్రీమాన్ ముడుంబై దామోదరచార్యులు 15వ పాశురాన్ని భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి, ఆలయ అర్చకులు పురుషోత్తమశర్మ, మహిళా భక్తులు చంద్రకళ, భవాని,శ్రీలత,జ్యోతి,జానకి,కీర్తన,రమ,శైలజ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్‌కు కనీస వేతనం 18000 ఇవ్వాలి

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్‌కు కనీస వేతనం 18000 ఇవ్వాలని శ్రామిక మహిళ సంఘం జిల్లా కన్వీనర్ చెరుకు ఏకలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని మాచారంలో జరిగిన సెక్టార్ మీటింగ్‌లో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సభ్యత్వ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గతంలో సమ్మె సందర్భంగా వారికి జీతాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారికి వేతనాలు మంజూరి చేయాలన్నారు. వేసవిలో ప్రభుత్వ పాఠశాలలతోపాటు సెలవులు ప్రకటించాలని, గర్భిణీస్త్రీ, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని, టిఆర్‌సి ఐదు ప్రకారం వేతనాలను ప్రతినెలా ఐదవ తారీఖు లోగా వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో రాజకీయ వేదికలు తగ్గించి పని భారంతోపాటు ఇతర కార్యక్రమాలను తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యుడు రణపంగ కృష్ణ, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ దుర్గాదేవి, జయమ్మ, సరిత, ప్రమీల, జ్యోతిలక్ష్మి, ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయంలో టెండర్ కం బహిరంగ వేలం

కనగల్,మేజర్‌న్యూస్‌: ఎల్లమ్మ ఆలయంలో2025 సంవత్సరం కొబ్బరి కాయల విక్రయానికి గాను వేలం పాటను నల్లగొండ జిల్లా సహాయ కమిషనర్ కార్యాలయం నందు ఆలయ అధికారులు సోమవారం నిర్వహించారు. రూ. 65.40లక్షల అధిక పాటగా ఎం.సోమయ్య పాడి ఉండగా ఇప్పటికే 6 సార్లు నిర్వహించగా గత సంవత్సరం కంటే వేలం తక్కువ వచ్చి నందున తాత్కలికంగా వాయిద వేస్తు రావటం జరిగింది. ఇట్టి వేలం గురించి అతనికే ఇవ్వాడంపై పై అధికారులకు నివేదిక పంపనున్నట్లు ఆలయ ఎండొమెంటు ఇన్‌స్పెక్టర్ సుమతి,ఈవో జయరామయ్య తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీదేటి వెంకట్‌రెడ్డి,మాజీ చైర్మన్‌లు యాదయ్య, కరుణకార్‌రెడ్డి,నాగేష్, సిబ్బంది చంద్రయ్య,ఉపేందర్‌రెడ్డి,నాగేశ్వరావు, అంజనేయులు, నాగరాజు,శ్రీకర్,తదితరులు పాల్గోన్నారు.

# దేవాలయంలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహా వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, అష్టోత్తర శతనామావళి, గోత్రనామార్చన,సేవాకాలము,ఆరగింపు,మంగళ శాసనము వంటి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లవిసేవా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురయ్య,ధర్మకర్తలు అంజయ్య,హరీష్ కుమార్, కవిత, నరసింహారావు, కృష్ణప్రసాద్, హనుమంతరావు, ఆలయ ఈవో లక్ష్మణ్‌రావు, అర్చకులు హరీష్‌కుమారచార్యులు, గోపాలం,పూర్ణ, లింగయ్య, నరసింహారావు, వెంకటేశ్వర్లు, కనకయ్య, కొత్త కళావతి,అనసూర్యమ్మ, పుష్ప,లక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఏఎస్సై రాములు అన్నారు. సోమవారం ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు పెన్‌పహాడ్ ఎస్సై గోపికృష్ణ మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలపై, సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులు, గుట్కా నివారణలపై పటిష్టంగా పని చేస్తున్నామని వివరించారు. బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలువద్దన్నారు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దన్నారు. మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింగ్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగంతో ప్రయాణించవద్దని వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్‌నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చెయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించొద్దన్నారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమావత్ ఆదిలక్ష్మి, పోలీస్ సిబ్బంది యాదగిరి, ప్రవీణ్, రవి, శ్రీనివాస్, కళాబృందం సభ్యులు గోపయ్య, గురులింగం, కృష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

# దశదిన కర్మకు హాజరైన సంకినేని



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన మామిడి రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు దశదినకర్మకు మండల నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి ఆబీద్, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధు, మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కేసరి శోభారెడ్డి, బూత్ అధ్యక్షులు బొల్లం అరవింద్, సూర్యాపేట మండల ఉపాధ్యక్షులు మొండికత్తి శివాజీ, గ్రామ సీనియర్ నాయకులు మామిడి వెంకన్న, మామిడి సోమయ్య, కొన్నె ఆంజనేయులు, రామానుజం, నల్లపు సైదులు, మామిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# గ్రీవెన్స్ డేతో బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు

## - జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

నల్గొండ జిల్లా బ్యూరో



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 43 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రికి వినతి పత్రం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రానికి చెందిన కల్నల్ వినయ్ భాను రెడ్డి అరుణాచల్ ప్రదేశ్‌లో వీర మరణం పొందడంతో అతనికి రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వాలని, ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు.

# తెలంగాణ వ్యవసాయం ఆర్గనైజేషన్ సెక్రటరీగా అబ్దుల్ సమి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర గ్రాడ్యుయేట్ వ్యవసాయ విస్తరణ 7వ వార్షిక సమవేశంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన అబ్దుల్ సమీకి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు, అబ్దుల్ సమీ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ వ్యవసాయ విస్తరణ అధికారులుకు ఏ సమస్య వచ్చినా నేను పరిష్కారానికి దారి చూపిస్తానని, అదేవిధంగ నా యొక్క ఎన్నికకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# అకారణంగా అర్ధరాత్రి రోడ్లపైకి వచ్చి న్యూసెన్స్ కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

## - కె.శివరాం రెడ్డి, డీఎస్పీ నల్గొండ

## - అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతున్న 103 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్

## - 90 బైకులు, 6 కార్లు, 2 ఆటోలు, 58 సెల్ఫోన్లు స్వాధీనం

## - 73 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు

నల్గొండ జిల్లా బ్యూరో





ఆదివారం అర్ధరాత్రి నల్గొండ పట్టణంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశానుసారం, నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో వరసగా రెండవ రోజు వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు సిఐలు 15 మంది ఎస్సైలు, 98 మంది కానిస్టేబుల్ మొత్తం 13 చెకింగ్ బృందాలుగా 10 పెట్రోలింగ్ పార్టీలుగా నల్గొండ పట్టణాన్ని అష్టదిగ్బంధం చేసి నల్గొండ పట్టణాన్ని జల్లెడ పట్టడం జరిగింది. యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 103 మందిని అదుపులోకి తీసుకొని డిఎస్పీ కౌన్సిలింగ్ చేయడం జరిగింది. అలాగే వారి వద్ద నుండి 90 బైకులు, 6 కార్లు, 2ఆటోలు, 58 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన 73 మంది పై డీడీ కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే డిసెంబర్ 31 కార్యక్రమం ఉద్దేశించి, అర్ధరాత్రి అరుగుల (చబుత్ర) మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాళ్లకు ఇబ్బందులకు గురిచేసిన, తాగి వాహనాల పై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్న, గొడవలు సృష్టిస్తున్న, అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించేది లేదని డిసెంబర్ 31 వ తారీఖు వరకు రెగ్యులర్గా ఈ డ్రైవ్ నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. అలాగే ఈ డిసెంబర్ 31వ తారీకు యాక్సిడెంట్, ఇన్సిడెంట్ ఫ్రీగా నల్గొండ పట్టణాన్ని చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిఐలు రాజశేఖర్ రెడ్డి, రాజు, ఎస్ఐలు నాగరాజు, సైదులు, సురేష్, సందీప్, శంకర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలలో నియమ నిబంధనలను పాటించాలి

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## భువనగిరి డిసిపి ఎం.రాజేష్ చంద్ర



భువనగిరి, మేజర్‌న్యూస్ : నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే యువకులు ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి, వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్ తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేపట్టారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలని ఆదేశించారు.ఆ తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని, పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్‌కు వాహనాలు ఇవ్వవద్దు. టపాసులు, డీజేలు నిషేధం, మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు, రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించవద్దు, ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దనీ, ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం చట్ట ప్రకారం నేరం రుజువు అయితే జైలు పలుగుతారని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్‌లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.మైనర్లు వాహనాలు వాహనాలు ఇవ్వవద్దు.ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని అన్నారు.న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నెంబర్స్ ఇవ్వవద్దని కోరారు. అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని డీసీపీ హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి కోరారు.